క్లుప్తంగా

దసరా ఉత్సవాలకు వేదికలు ముస్తాబు



కాల్వశ్రీరాంపూర్: మండలంలో వివిధ గ్రామాల్లో దసరా ఉత్సవాలకు వేదికలు సిద్ధమయ్యాయి. శమీ పూజ గద్దెల నిర్మాణం, జమ్మిచెట్టుకు పూజ చేసే స్థలంలో మొరం పోసి చదును చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాట్లను ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, కార్యదర్శులు, ఎస్సై వెంకటేశ్ పర్యవేక్షించారు.

కబడ్డీ విజేతలకు బహుమతి ప్రదానం



బహుమతి అందజేస్తున్న బక్కారావు

ముత్తారం: మండలంలోని ఓడెడ్‌లో దసరా పండుగ సందర్భంగా శుక్రవారం మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు ఆధ్వర్యంలో యువతకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. విన్నర్ జట్టుకు రూ.5వేలు, రన్నర్ జట్టుకు రూ.3వేల నగదు మాజీ సర్పంచ్ బక్కారావు అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ దేవునూరి బానుకుమార్, నాయకులు సిరికొండ వేణుగోపాల్‌రావు, శేరు స్వామిపటేల్, ఇరిగేసి రవీందర్‌రావు, అల్లాడి శ్రీనివాస్‌రావు, దివాకర్, హరీశ్ పాల్గొన్నారు.

మిత్రుల ఆర్థిక చేయూత



డిపాజిట్ బాండ్ అందజేస్తున్న మిత్రబృందం

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన దీకొండ మహేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2003–04లో మహేశ్‌తో కలిసి పదోతరగతి వరకు చదువుకున్న మిత్రులు రూ.40వేలు సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసి బుక్‌తో పాటు డిపాజిట్ బాండ్‌ను మృతుని భార్య, కుమార్తెకు అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు కొప్పుల మహేశ్, మల్లెత్తుల సంతోష్, బొమ్మెనవేని సతీశ్, అమరగాని శ్రీనివాస్, నిట్టు స్వామి, కొమ్మ సతీశ్, చుక్క స్వామి ఉన్నారు.

నియామకం



గోపాల్‌రావు

జ్యోతినగర్: లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్‌పర్సన్ (విజన్ కేర్)గా సంధినేని గోపాల్‌రావును నియమిస్తూ జిల్లా గవర్నర్ ఎస్.వెంకటేశ్వరరావు ఉత్తర్వులు విడుదల చేస్తూ శుక్రవారం నియామక పత్రాలు అందించారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న కంటి ఆపరేషన్లు, చికిత్స శిబిరాలను ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన సంధినేని గోపాల్‌రావు పర్యవేక్షించనున్నారు. కంటి ఆపరేషన్ల శిబిరాలను విజయవంతం చేయడం, లయన్స్ క్లబ్ సభ్యులను చేర్పించడం కంటి ఆపరేషన్లకు పేదవారిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు గోపాల్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. ఆయనకు జిల్లా కేబినెట్‌లో స్థానం లభించింది.

వైభవంగా హోమం



ఓదెల: మండలంలో దుర్గామాత పూజలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దుర్గామాత మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మండలంలోని కొలనూర్‌లో అర్చకులు 3గంటల పాటు నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నిరుపేద మహిళకు ఆర్థికసాయం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన ఒజ్జెపెల్లి స్వప్న ఇటీవల అనారోగ్యానికి గురైంది. భర్త ఓదెలు కూలి చేస్తూ భార్య బాగోగులు చూస్తున్నాడు. స్వప్న ఇబ్బందులు గమనించిన మాజీ ఎంపీటీసీ గూడెపు జనార్దన్‌రెడ్డి శుక్రవారం స్వప్న వైద్య ఖర్చుల కోసం రూ.5వేల నగదు, బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. కటకం తేజరావు, పంజాల రవీందర్, రామిడి హరి, సంతోష్, గూడెపు రాంరెడ్డి, గోపు రవి, సిరికొండ చందయ్య ఉన్నారు.



జూలపల్లిలో అమ్మవారికి పూజలు

అమ్మా భవానీ.. కరుణించు తల్లి

జూలపల్లి: మండలంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మహిషాసుర మర్దినిగా భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కుమ్మరికుంటలో మహిళలు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జూలపల్లి, అబ్బాపూర్‌లో మాలధారణ భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. తుమ్మ మధు, పాటకుల అనిల్, ప్రసాద్, పాటకుల సురేశ్, బండి స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.



సుల్తానాబాద్: శాస్త్రినగర్‌లో కుంకుమ పూజలు

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ దుర్గామాత వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో కుంకుమ పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుభాష్‌నగర్ గణేశ్ మండప భవన నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీలు గుర్రాల లావణ్య, మల్లేశం రూ.5వేల విరాళం అందజేశారు. స్థానిక నిర్వాహకులు బండ తిరుపతి, మెరుగు యాదగిరి ఉన్నారు.



కాల్వశ్రీరాంపూర్ మొట్లపల్లిలో..

టీటీడీ ఆధ్వర్యంలో కుంకుమపూజలు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని కనుకులలో ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గామాత వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. టీటీడీ ధర్మప్రచార పరిషత్ ధర్మాచార్యులు మెంగని చంద్రశేఖర్, అర్జున్‌రావు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మొట్లపల్లిలో శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు చేశారు. పెగడపల్లిలో అన్న సంతర్పణ నిర్వహించారు.

ప్రతీ గ్రామంలో జమ్మిచెట్టు నాటుతాం

గోదావరిఖని: రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రతీ గ్రామంలో జమ్మిచెట్టు నాటుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్‌రావు పిలుపు మేరకు గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం, డివిజన్‌లో జమ్మిచెట్టు నాటుతామని పేర్కొన్నారు. హిందూ సంప్రదాయంలో విజయదశమి పర్వదినం రోజున జమ్మిచెట్టును పూజించటం సంప్రదాయంగా వస్తోందని, పూర్వీకులు ఆచరిస్తున్న సంప్రదాయం నేటికీ కొనసాగుతోందన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం పార్టీ కార్యాలయం ఆవరణలో జమ్మిచెట్టు నాటారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, అనుముల కళావతి, గోప్తు ఐలయ్యయాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోరుకంటి చందర్

అందుబాటులోకి ఆర్వో వాటర్ ప్లాంట్

- 25రోజులు మూసి ఉన్న వైనం
- తాగునీటికి ఇబ్బంది పడ్డ కార్మిక కుటుంబాలు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ తెలంగాణ చౌరస్తా వాటర్ ట్యాంక్‌కు నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ అందుబాటులోకి రానుంది. 25రోజుల నుంచి మూసి ఉండడంతో కార్మిక కుటుంబాలు తాగునీటి కోసం ఇబ్బంది పడ్డారు. రామగుండం కార్పొరేషన్ ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సింగరేణి కార్మిక కుటుంబాలకు, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు దాదాపు రూ.16.5 లక్షల నిధులతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను గతేడాది జూలై 2023లో అప్పటి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, అప్పటి సింగరేణి ఆర్జీ–2జీఎం మనోహర్‌తో కలిసి ప్రారంభించారు. రోజుకు 2వేల లీటర్ల తాగునీరు అందించే వాటర్ ప్లాంట్ ఏడాదిలోనే మూతపడడంపై కార్మిక కుటుంబాలు అసహనం వ్యక్తం చేశాయి. వాటర్ ఫిల్టర్ ప్యూరిఫైర్‌కు సంబంధించిన భాగం ఒకటి మరమ్మతుకు గురికావడంతో వాటర్ ఫిల్టర్ సరిగా ప్యూరిఫైర్ కావడం లేదు. దీంతో వాటర్ ప్లాంట్‌ను మూసి వేసినట్లు సింగరేణి సంబంధించిన అధికారులు పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ నిర్వహణ సరిగా లేకపోవడంతోనే మిషనరీ రిపేర్‌కు వచ్చిందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై ఆర్జీ–2 ఏరియా సివిల్ ఈఈ రాజును వివరణ కోరగా వాటర్ ప్లాంట్‌కు సంబంధించి చెడిపోయిన భాగాలు ఆర్డర్ ఇచ్చిన మిషనరీ భాగాలు రావడానికి కొంత ఆలస్యమైందన్నారు. భాగాలు తెప్పించినట్లు శనివారం నుంచి అందుబాటులోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు.



సింగరేణి ఆర్వో వాటర్‌ప్లాంట్

ఆస్ట్రేలియాలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు



కాల్వశ్రీరాంపూర్: ఆస్ట్రేలియన్ తెలంగాణ స్టేట్ అసోసియేషన్ నేతృత్వంలో ఆ దేశంలో ఈనెల 5వ తేదీన బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆస్ట్రేలియా న్యూసౌత్‌వేల్స్ రాష్ట్రం సిడ్నీ నగరం 110 గిల్బారోడ్డు గిరావిన్ హైస్కూల్లో ప్రారంభమైన ఈ వేడుకలు శుక్రవారం ముగిశాయి. తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ ఆటాపాటలతో సందడి చేశారు. చిన్నారులు, మహిళలకు బతుకమ్మ పేర్చడం, ఆటాపాట, కోలాటం పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్నవారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం స్థానిక పరమత లేక్‌లో బతుకమ్మలు నిమజ్జనం చేశారు.

కష్టపడి చదివితే ఉద్యోగం సొంతమే

సుల్తానాబాద్: ప్రతీఒక్కరు కష్టపడి చదివితే ఉద్యోగం సొంతమవుతుందని డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్‌గా(బయోసైన్స్) ఎంపికైన నేరెళ్ల రజనీ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన ఆమెను మండల కేంద్రంలో శుక్రవారం రజక కుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నిట్టూరి రాజేశం, ఉపాధ్యక్షులు అంజయ్య, తోటపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శులు కొత్తకొండ శ్రీనివాస్, నిట్టూరి దీపక్, గౌరవ అధ్యక్షుడు మైసయ్య, సలహాదారుడు నిట్టూరి కృష్ణ, కోశాధికారి ఆనంద్, కార్యవర్గ సభ్యులు చాతల శివ, నిట్టూరి శ్రీనివాస్, జిల్లా టగ్ ఆఫ్ వార్ జనరల్ సెక్రటరీ ఆలేటి సంపత్ కుమార్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న రజక సంఘం మండల కార్యవర్గం

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ



ముత్తారం: పరామర్శిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

ముత్తారం: మండలంలోని కేశనపల్లి, ముత్తారంలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను శుక్రవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. ముత్తారంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూటి రఫీ తండ్రి బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మంత్రి శ్రీధర్‌బాబు వారిని పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పీటీసీలు చొప్పరి సదానందం, నాగినేని జగన్ మోహన్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ మంథని అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, సింగిల్‌విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, నాయకులు కోల విజయ్, మద్దెల రాజయ్య, బియ్యని శివకుమార్, దాసరి చంద్రమౌళి, తీగల సత్యనారాయణరావు, బుచ్చాంరావు, తాటిపాముల శంకర్, చారి, అనుము సమ్మయ్య, రామస్వామి, బక్కతట్ల వినీత్ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీకి చెందిన కాంగ్రెస్ రామగిరి మండలం మాజీ ఎంపీపీ బెల్లంకొండ విజేందర్‌రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మంత్రి శ్రీధర్‌బాబు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, నాయకులు ఉన్నారు.

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామానికి కాంగ్రెస్ నాయకుడు మేడగోని రాంచంద్రంగౌడ్ కుమారుడు మేడగోని సుజిత్ చంద్ర అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబాన్ని పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, సీనియర్ నాయకులు వనం రాంచందర్‌రావు, బొల్లపల్లి స్వామిగౌడ్, ఆరెల్లి కొమురయ్యగౌడ్, చొప్పరి సదానందం, పొన్నం సత్యనారాయణగౌడ్, అడ్డూరి ప్రవీణ్ ఉన్నారు.

ప్రైవేట్ సెక్యూరిటీగార్డుకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ఏరియా సెక్యూరిటీ అధికారి

రామగిరి: ఆర్జీ–3 డివిజన్‌లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వేల్పుల సతీశ్‌కు శుక్రవారం ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ చేతుల మీదుగా రూ.12,200 అందజేశారు. వేల్పుల సతీశ్ తండ్రి ఇటీవల మృతి చెందారు. కాగా తోటి సెక్యూరిటీ సిబ్బంది తమ వంతు సాయంగా జమ చేసిన డబ్బులను ఏరియా సెక్యూరిటీ అధికారి చేతుల మీదుగా అందజేశారు. జూనియర్ ఇన్‌స్పెక్టర్ పుట్టపాక రాజయ్య, జమేదార్లు తోట రాజేశం, ఓదెలు, పిట్ సెక్రటరీ సీ.హెచ్.శ్రీనివాసరాజు, నూనె కొమురయ్య, కట్కూరి సురేశ్, ఎడమల్ల రవి, సూపర్‌వైజర్ కలవేన సదానందం, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కుంట విజయ్, జంజర్ల శ్రీకాంత్, సాగర్, నగేష్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలోని పాత పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. పొత్కపల్లి మీదుగా ఓదెల, జమ్మికుంట వైపునకు వెళ్లే ఎలాంటి అనుమతి లేని పలు వాహనాలకు జరిమానా విధించారు.



రామగుండం: పట్టణంలోని ప్రధాన రహదారులపై గ్రామ సింహాలు మందలుగా సంచరిస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వాహనదారులు సైతం ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత కార్పొరేషన్ అధికారులు స్పందించి కుక్కలను బంధించి మరో చోటుకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మా ఫోన్ నంబర్ : 97053 46608

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

పోలీసు జాబ్ వదిలి.. ఉపాధ్యాయ వృత్తిలోకి

రామగిరి: రామగుండం కమిషనరేట్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తూనే డీఎస్సీ నోటిఫికేషన్ రాగానే సన్నద్ధమై ఎస్జీటీలో జిల్లాస్థాయిలో 6వ ర్యాంకు సాధించింది రామగిరి మండలం బేగంపేటకు చెందిన మమత. తండ్రి మొండయ్య గతంలో ఓసీపీ–1 లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేసి ప్రమాదవశాత్తు గాయపడి దివ్యాంగుడిగా మారాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ గతంలో ఉద్యోగాలకు ప్రయత్నిస్తూ పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందింది. జాబ్ చేస్తూనే టీచర్ ఉద్యోగానికి సన్నద్ధమై విజయం సాధించింది.



తల్లిదండ్రులతో బందారపు మమత (ఫైల్)

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రైతుబిడ్డ

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ అల్లూరు గ్రామానికి చెందిన మారెల్లి సర్వోత్తంరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 2024 డీఎస్సీ ఫలితాల్లో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 64వ ర్యాంక్ సాధించి ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా విజయం సాధించారు. ఈనెల9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రం అందుకున్నారు. సర్వోత్తం గతంలో నవోదయ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోచింగ్ ఇచ్చారు.



సర్వోత్తమ్ రెడ్డి

స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన సింగరేణి కార్మికుడు



రాజేందర్ రాథోడ్

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలో నివాసం ఉంటూ ఆర్జీ–3 ఏరియా ఏఎల్పీ ప్రాజెక్ట్‌లో సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌లో సింగరేణి ఉద్యోగం చేస్తున్న రాజేందర్ రాథోడ్ 2024 డీఎస్సీలో జనరల్ కేటగిరీలో జిల్లాస్థాయిలో రెండో ర్యాంక్ సాధించారు. స్కూల్ అసిస్టెంట్‌గా గణితంలో ఉద్యోగం సాధించారు. గతంలో 2018లో ఎల్ఐసీలో ఏఏవోగా, 2019లో ఆర్‌డీహెచ్‌ఎంఎస్‌లో ఉద్యోగం సాధించారు. 2022 సింగరేణిలో రాత పరీక్షలో ఉద్యోగం సాధించారు. టీచర్ వృత్తిపై ఆసక్తితో ప్రతీరోజు ప్రైవేట్ పాఠశాలలో ఖాళీ సమయంలో రెండు, మూడు గంటల పాటు ఉచితంగా విద్యార్థులకు విద్య బోధించేవారు. 2024 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడిగా 9న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రం అందుకున్నాడు. ఉపాధ్యాయ వృత్తిలోనే కొనసాగుతానని రాథోడ్ తెలిపారు. త్వరలోనే సింగరేణి ఉద్యోగానికి రాజీనామా చేయనున్నట్లు పేర్కొన్నారు.

దసరా ఉత్సవాల్లో పాల్గొనాలి

జూలపల్లి: దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు హిందూబంధువులు తరలి రావాలని ఖండ కార్యవాహ పాటకుల మహిపాల్ కోరారు. ఉదయం 9గంటలకు దసరా ఉత్సవం, పథసంచలన్ కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఆయన వెంట విద్యాసాగర్ ఉన్నారు.

నిరుద్యోగులకు అండగా లైబ్రరీ నిలుస్తుంది

సుల్తానాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న లైబ్రరీ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు అండగా నిలుస్తుందని ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్‌గా ఎంపికైన కల్వల వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలోని లైబ్రరీలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పలువురు నిరుద్యోగులు శుక్రవారం వెంకటేశ్‌ను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పలు ప్రముఖ తెలుగు దినపత్రికలతో పాటు పోటీ పరీక్షలకు పంపిస్తున్న లైబ్రరీలో దొరికిన ప్రతీ పుస్తకం పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందన్నారు.

బతుకమ్మ నిమజ్జనానికి కార్పొరేషన్ ఏర్పాట్లు శూన్యం

జ్యోతినగర్: బతుకమ్మ నిమజ్జనానికి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాట్లు శూన్యమని మూడో డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. బతుకమ్మ పండుగకు ఏటా ఎన్టీపీసీ సంస్థ సీఎస్సార్ నిధులు విడుదల చేసి ఆయా డివిజన్లలో బతుకమ్మ నిమజ్జన ప్రాంతాల్లో పరిశుభ్రం చేయడం, లైట్లు బిగించడంతో పాటు బహుమతులు అందించే వారన్నారు. కొన్నేళ్లుగా ఎన్టీపీసీ రామగుండం సీఎస్సార్ నిధులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.25లక్షలు ఎన్టీపీసీ ప్రభావిత, పునరావాస ప్రాంతాలతో పాటు ఇతర డివిజన్లలో బతుకమ్మ ఏర్పాట్ల కోసం డిపాజిట్ చేసినట్లు తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం నిధులను ఆయా డివిజన్లకు కేటాయించి, ఖర్చు చేయకపోవడం మూలంగానే చీకటిలోనే బతుకమ్మలు నిమజ్జనం చేశారన్నారు. డివిజన్‌కు రూ.50వేల నిధులను బతుకమ్మ ఏర్పాట్ల కోసం ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.

డ్రైనేజీనా.. భూగర్భ వంతెనా!

రామగుండం: పట్టణంలోని రైల్వే భూగర్భ వంతెన భూగర్భ డ్రైనేజీని తలపిస్తోంది. అందులో నుంచి మురుగు నీరు ప్రవహిస్తుండడంతో ఇరువైపులా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. దుర్వాసన, దోమలతో కనీసం నడిచే వీలు లేకుండా మురుగు నీరు పారుతోంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి భూగర్భ వంతెనలోకి డ్రైనేజీ నీరు చేరకుండా అడ్డుకట్ట వేసి రాకపోకలకు అవాంతరాలను తొలగించాలని కోరుతున్నారు.



అంతర్జాతీయ బాలికా దినోత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బాలికలు

రామగుండం: పట్టణంలోని తబిత ఆశ్రమంలో మహిళా సాధికారత కేంద్రం, ఐసీపీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కో–ఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడారు. బాలిక చదువు, టోల్ ఫ్రీ నంబర్స్, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీపీవో కమలాకర్, పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ అనిల్‌కుమార్, లీగల్ కౌన్సిలర్ రజిత, తబిత నిర్వాహకులు పాల్గొన్నారు.